మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Chief Bureau
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనంకోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
గురువారం, జనవరి 15, 2026 పేజీలు : 8







## వాడ వాడల భోగి సంబరాలు
## భారీ ఎత్తున భోగిమంటలు



**జి.మాడుగుల మనం ప్రతినిధి.** మండల కేంద్రంలో బుధవారం నాడు గ్రామంలో వీధి వీధిలో మహిళలు బంధువులతో కలిసి భోగి మంట వేసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు భోగి భాగ్యాలకు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది సాంప్రదాయాలలో ఎంతో విశిష్టత కలిగిన పండుగలో హిందువులకు భోగి సంక్రాంతి కనుమ పెద్ద పండుగలని చెప్పవచ్చు ఈ పండుగను రాష్ట్రంలోనే కాక ఇతర ప్రాంతాల్లో కూడా ఎంతో కుటుంబ సమేతంగా ఆట పాటలు పిండి వంటలు కోళ్ల పందాలు ముగ్గుల పోటీలు గంగిరెద్దులు ఆడమగా తేడా లేకుండా ప్రతి కుటుంబంలో చుట్టాలతో నిండిపోయి ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు ఇలాంటి పండుగను జరుపుకోవడం మన హిందూ ధర్మం తో పాటు ప్రతి ఒక్కరు స్నేహ భావం ఏర్పడుతుందని పలువురు అన్నారు నేడు సంక్రాంతి పర్వదినం సందర్భంగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రతి ఇళ్లల్లో సందడి నెలకొంటుంది.












## భారతదేశంలో బాలికల స్థితి....

# ప్రభుత్వ సంరక్షణా పథకాలు



భారతదేశంలోని మొత్తం జనాభాలో మూడింట ఒక వంతు 18 సంవత్సరాల వయసు కంటే తక్కువ వయసు గల బాలబాలికలే ఉన్నారు. అంతే కాకుండా భారత దేశంలో బాల కార్మికుల సంఖ్య కూడా ఎక్కువే ఆడపిల్లల అంతస్తు చాలా తక్కువ. ప్రస్తుత సామాజిక రాజకీయ ఆర్థిక పరిసరాలలో బాలికల మనగడకే ముప్పు వాటిల్లుతుంది. దశాబ్దం నుంచి చాలా దేశాలు ప్రపంచీకరణ యొక్క ప్రభావం వల్ల ముఖ్యంగా బాలల ఆరోగ్యం, విద్య, పోషకాహార లోపం వంటి అంశాలపై అధికంగా ఉండడాన్ని గమనిస్తున్నాయి. పేదవారి జీవనం, జీవితాలను నాశనం చేస్తున్న కొత్త ఆర్థిక క్రమం పథకాలపై బాలలపై మరీ ఎక్కువగా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ప్రపంచంలోని భారతదేశం వంటి దేశంలో స్త్రీలు బాలికల అంతస్తు కులం వర్గం లింగ భేదం, ప్రాంతం మతం ప్రభుత్వ పథకాలపై ఆధారపడి ఉంటుంది. ప్రతి సంవత్సరం భారతదేశంలో 2.5 మిలియన్ల పిల్లలు చనిపోతున్నారు. ప్రపంచంలోని ఐదు మరణాలలో ఒకటి భారతదేశంలోనే సంభవిస్తుంది. భారతదేశంలో నవజాత శిశు మరణాల రేటు తగ్గుతున్నప్పటికీ నవజాత శిశువుల ఆరోగ్యప్రసాదాలు ఇతర దేశాల్లో కంటే భారతదేశం లోనే ఎక్కువ.

బాలికల స్థితి: భారత దేశంలో ప్రతి 11 మంది పిల్లలలో ఒకరు ఐదు సంవత్సరాల లోపు వారే ఎక్కువగా మరణిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో బరువు తక్కువగా ఉన్న శిశువులలో 35 శాతం మంది భారతదేశంలోనే జన్మిస్తున్నారు. భారతదేశంలో ప్రతి 1,000 మంది బాలురకు 927 మంది బాలికలు మాత్రమే ఉన్నారు. ఈ నిష్పత్తి కొన్ని ప్రాంతాలలో ఇంకా తక్కువగా ఉన్నది. 65 శాతం మంది బాలికలు 18 సంవత్సరాల లోపే వివాహితులు, తల్లులవుతున్నారు. ప్రతి వందమంది బాలల్లో 19 మంది స్కూల్ కు వెళ్ళనివారై సెకండరీ స్థాయికి చేరుకునేసరికి డ్రాప్ అవుట్ రేటు 50% కంటే ఎక్కువగా ఉంది. ప్రతి వందమంది బాలికలలో 66 మంది స్కూలుకు మానేస్తున్నారు. ఇద్దరు పిల్లలు ప్రమాణం కూడా లింగమరణానికి దారితీస్తుంది. బాలికకు ఒక పెద్ద ప్రమాదంగా మారింది. పరిశోధకులు ప్రభుత్వ పథకాలలో లోపాలు ఉన్నాయని భావిస్తున్నారు.

బాలికల విద్య: భారతదేశంలోని విద్యావ్యవస్థ బడి మానేసే వారి రేటు ఎక్కువగా ఉండడానికి కారణాలు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం. విద్యా ప్రమాణాలు తక్కువగా ఉండడం. జెండర్ అసమానతలు వైకల్యం పట్ల పక్షపాత ధోరణి కుల వివక్ష విద్యా వ్యవస్థలో హంసాత్మకంగా పిల్లలను శారీరకంగా దండించడం అని చెప్పవచ్చు. దేశంలోని పిల్లలకు సరైన ఆహారం లభించ చేయడానికి భారత ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పౌరుల మౌలిక హక్కులలో ఆరోగ్యంగా బతకడం అతి ప్రధానమైనది. 15 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు ప్రమాణాలు భారతదేశంలోని 26 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలోని 640 నగరాలు పట్టణాలలో ప్రతి 1,000 మంది బాలలకు 904 మంది బాలికలు ఉన్నారని, 2001 జనాభా గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఆరు సంవత్సరాల వయస్సు సమూహంలోని వారిలో ప్రతి 1,000 మంది బాలలకు 919 మంది బాలికరే ఉండడం మురికి వాడల్లో కనపడుతుంది. పిల్లలు బాలికల అంతస్తులు మెరుగుపరచడానికి భారతదేశం ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ బాలలకు సంబంధించిన ఘనాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి .



తెలంగాణలో బాలికల అంతస్తు: తెలంగాణను వెనుకబడిన రాష్ట్రంగా పేర్కొంటూ మొత్తం ఉమ్మడి పది జిల్లాలలో 9 జిల్లాలను వెనుకబడినవేనని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో ఈ ప్రాంతాన్ని తీర్ల నిర్లక్ష్యం చేయబడింది. గ్రామీణ ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. సహజ వనరులను దోపిడీ చేయడంతో గ్రామీణ జీవనం ఎంతో నష్టపోవడమే కాకుండా కుటుంబ సభ్యులు కూడా పురుషుల వలస పోవడానికి దారితీసింది. ఒంటరి స్త్రీ పిల్లలను పెంచడం మన సమాజంలో ఇప్పటికీ ఒక సవాలే. దీంతో పాటు బాలిక అంతస్థు కూడా ప్రభావానికి గురవుతుంది. పిల్లల పోషకాహార లోపం లో నల్గొండ వంటి జిల్లాలలో బాలికలను ఎక్కువగా బాలికలను అమ్మి వేయడం కూడా మనం గమనించవచ్చు. నల్గొండ మహబూబ్నగర్ వరంగల్ లోని వెనుకబడిన ప్రాంతాల నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే వారి సంఖ్య ఎక్కువ. దీంతో బాలికపై మరింత భారం పెరుగుతుంది .విద్య ఆరోగ్యం ప్రైవేట్ కావడం కార్పొరేటీకరణ ఫలితంగా ఇంటిలో పని చేయడానికి ఉపయోగపడుతున్నారు. కొన్ని ప్రాంతాలలో జోగిని, మాతమ్మ, దేవదాసులుగా దేవుని పేరిట ఆడపిల్లలను త్యాగం చేయడానికి సాంస్కృతిక కారణాలు ఉన్నాయి. మహబూబ్నగర్ నిజామాబాద్ కరీంనగర్ నల్గొండలోని కొన్ని ప్రాంతాల్లో ఈ ఆచారాలు ఇంకా కొనసాగుతున్నాయి. జోగిని ఆచరణ అధికారికంగా నిషేధించినప్పటికీ ఇంకా కొనసాగుతుంది.

తెలంగాణలో బాలికల నిష్పత్తి: తెలంగాణలో బాలిక అంతస్తు సంతృప్తికరంగా లేకపోయినప్పటికీ లింగ నిష్పత్తి దేశం మొత్తం సరాసరి కంటే మెరుగ్గాని ఉంది .2011 జనాభా అంకాల ప్రకారం దేశం మొత్తానికి లింగ నిష్పత్తి వెయ్యిమంది పురుషులకు 943 మంది స్త్రీలే తెలంగాణలో లింగ నిష్పత్తి వెయ్యి మంది పురుషులకు 98 మంది స్త్రీలు ఉన్నారు. ఖమ్మం అదిలాబాదులో కూడా లింగ నిష్పత్తి ఎక్కువగా ఉంది. జీరో నుండి ఆరు సంవత్సరాల మధ్య వయస్సులోని బాలికల గణాంకాల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 2001లో జనాభా గణాంకాల ప్రకారం లింగ నిష్పత్తి 1000 మంది బాలురకు 957 మంది బాలికలు ఉన్నారు.



బాలికల అంతస్తు పెరగడానికి ప్రభుత్వ చర్యలు: నవంబర్ 20, 1989న యూఎస్ జనరల్ అసెంబ్లీ బాలల హక్కుల కన్వెన్షన్ను ఆమోదించింది. ఆ రోజు నుండి అనగా జనవరి 26, 1990 నాడు 61 దేశాలు దానిపై సంతకాలు చేశాయి. ఈసిఆర్ సి 18 సంవత్సరాల్లోపు బాల బాలికలందరికి లింగభేదం వరద బేధం భాషా మతం జాతి అనే అంశాలతో సంబంధం లేకుండా వర్తిస్తుంది. భారతదేశంలో 1992లో సి ఆర్ సి ని అంగీకరించింది. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వం పిల్లల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టింది. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖలోని భాగంగా ఉన్న స్త్రీల అభివృద్ధి డిపార్ట్మెంట్ స్థానంలో స్త్రీలు పిల్లలు అభివృద్ధికి ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేశారు. బాలల జాతీయ చార్టర్ 2003 బాలల జాతీయ చర్య ప్రణాళిక 2005 బాలల సంరక్షణ హక్కుల చట్టం 2006ను అమలు పరచడానికి జాతీయ కమిషన్ ఏర్పాటు చేశారు. వీటితోపాటు బాలల జాతీయ పథకం 1974లో కూడా అమల్లో ఉంది. భారత జాతీయ చర్య ప్రణాళిక 2005ను ప్రభుత్వం ఆగస్టు 25 లో జారీ చేసింది. స్త్రీలు పిల్లలు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం భారతదేశంలోని పిల్లల దుర్వినియోగాన్ని అధ్యయన చేసి పిల్లలపట్ల నేరాలకు వ్యతిరేకంగా చట్టాన్ని తయారు చేసే ప్రక్రియలో ఉంది. బాల్య వివాహానికి సంబంధించిన ప్రోత్స చట్టాలను సవరించే ప్రక్రియను కూడా చేప ట్టింది. పార్లమెంటు ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 ఆమోదించింది. ఈ బిల్లు బాల్యవివాహాన్ని ప్రోత్సహించే వారిని ఆచరణలో పెట్టే వారిని కఠినంగా శిక్షిస్తారు. బాల బాలికల బడ్జెట్ను విశ్లేషణ ప్రాముఖ్యతను గుర్తిస్తూ స్త్రీలు పిల్లల అభివృద్ధి మంత్రిత్వ శాఖ బాలల బడ్జెట్ను సంస్థలతో చేసి దాన్ని కొత్త నేషనల్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఫర్ చిల్డ్రన్ 2005లో చేర్చారు. బాలల న్యాయం 2006లో సవారం బజరడమే కాకుండా దీనికి సంబంధించిన కేంద్ర నియమాలు కూడా తయారు చేశారు. ఈ విధంగా భారత దేశంలో బాలికలకు సరియైన అంతస్తుని కల్పించి వారి హెూదాను పెంచుతూ బాలికా సంరక్షణ పథకాలలో హితోహికంగా సహాయం చేస్తూ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు తగిన సూచనలు చేస్తూ బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి బాలిక అంతస్తు ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వమే కాకుండా అన్ని రాష్ట్రాల సమన్వయంతో పని చేయిస్తూ బాలిక అంతస్తులు పెంచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అనడంలో సందేహం లేదు.

పందిరి శ్రీనివాసులు. ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె (జర్నలిజం) పిజిడిసిజే( జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.



## వైభవంగా గోదా రంగనాధుల కళ్యాణం



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** స్థానిక కీటిన్ పేట దరి శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం బోగి పర్వదినం పురస్కరించుకొని గోదా రంగనాధుల కళ్యాణం అత్యంత వైభవముగా జరిగినది. ఈ కార్యక్రమం ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, తాతాజీ ల ఆధ్వర్యంలో జరుగగా భీమిలి మండల తహసీల్దార్, రామారావు, శర్మ అశేష భక్త జనులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ భోగభాగ్యలతో సంతోషంగా ఉండాలి

### -వృద్దులకు చీరలు పంపిణీ చేసినదారెల సర్పంచ్ పాండురంగ స్వామి



**ముంచంగి పుట్టు మనం ప్రతినిధి జనవరి 14:** అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ కేంద్రం దారెలా గ్రామంలో గ్రామస్తులు వృద్ధులతో కలిసి టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి సంక్రాంతి సంబరాలు జరుపుకోన్నారు. ఈ సందర్బంగా వృద్ధులకు చీరలు రగ్గలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం టీడీపి డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని బోగా భాగ్యలు కలిగి సిరి సంపాదలు ప్రసాదించాలని ప్రతి ఒక్కరికి సిరి సంపాదలు కలిగి ప్రజలందరూ సుశాంపనంగా విరాజల్లాలని ఆకాక్షిస్తూ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చవిటియా గోపాలం,తాంగుల మాణిక్యం,చంద్ర ప్రకాష్,సమారెడ్డి ఆనందరావు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగకు క్రీడలతో శుభారంభం

### దామనపల్లి పంచాయితీలో యువతకు వాలీబాల్ కిట్ల పంపిణీ



గూడెంకొత్తవీధి జనవరి 14 మనం ప్రతినిధి : మండలంలో దామనపల్లి పంచాయితీ పరిధిలోని పలు గ్రామాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండగ సమయంలో యువత ఎటువంటి చెడు వ్యసనాలకు, కోడి పందేలు, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. పండగను సద్వినియోగం చేసుకుంటూ యువత శారీరకంగా, మానసికంగా ఉత్సాహాన్ని పొందే వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడల్లో పాల్గొని ఆనందంగా గడపాలని కోరారు. పండగ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇతరులకు ఇబ్బందులు కలిగించే పనులు చేయకుండా, తన ఆనందంతో పాటు ఇతరుల ఆనందాన్ని కూడా గౌరవిస్తూ సంక్రాంతిని శాంతి యుతంగా, సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ జీకేవీధి మండల ఎంపీపీ సాగిన బాలరాజు, చింతపల్లి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అరకు ఇర్మియా,వైఎస్సార్‌సీపీ నాయకులు రాజారావు, నూకరాజు, నాగరాజు, జె. నాగరాజు,రాధాకృష్ణ,వార్డు మెంబర్ తెల్లన్న దొర,యువ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దివిస్ క్రికెట్ జట్లను అభినందించిన సిపి డాక్టర్ శంఖబ్రత భాగ్చి




**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** దివిస్ ఛాలెంజర్స్ క్రికెట్ పోటీలలో భీమిలి మండలం చిప్పాడ కూల్ థంపర్స్ జట్టు కైవసం చేసుకుంది. పాత మూల కొద్దు క్రీడా మైదానంలో బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో కొత్త మూలకుద్దు జైంట్ మూవర్స్ జట్టుపై విజయం సాధించింది. సుమారు 21 రోజుల పాటు జరిగిన ఈ మెగా టోర్నీలో భీమిలి, భోగాపురం పరిసర మండలాలకు చెందిన 13 పంచాయతీల నుండి 31 గ్రామాలకు చెందిన 32 జట్లు తలపడ్డాయి. మొత్తం 63 మ్యాచ్లు జరగగా అందులో 48 లీగ్ మ్యాచ్లు మరియు 15 నాక్ అవుట్ మ్యాచ్ లు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి ఫైనల్ మ్యాచ్ ను తిలకించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులు మరింత నైపుణ్యాలను పెంపొందించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఓడిపోయిన వారు మరింత క్రీడా స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళలకు కూడా ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించాలని దివిస్ యాజమాన్యానికి సూచించారు. తదనంతరం గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ స్థానాల్లో నిలిచిన జట్లకు ప్రత్యేకమైన ట్రోఫీలు, జ్ఞాపికలు మరియు రు.1,06,000/- నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో దివిస్ జనరల్ మేనేజర్ వై.ఎస్ కోటేశ్వరరావు, డీజిఎం పి. జగదీష్ కుమార్, డీజీఎం గోపీనాథ్, సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్, సిఎస్ఆర్ సిబ్బంది, క్రీడాకారులు క్రీడాభిమానులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం అయినా స్పందించని యంత్రాంగం






**చోడవరం మనం ప్రతినిధి :** చోడవరం నుండి అనకాపల్లి అలాగే విశాఖపట్నం వెళ్లే ప్రధాన రహదారి లో చోడవరం బల్క్ మిల్క్ దగ్గర ఉన్న కల్వర్టు. ఈ కల్వర్టు గోడలు విరిగిపోయిన గత ఐదు సంవత్సరాలుగా ఎవరు పట్టించుకోలేదు సరి కదా అధికారులు కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం అత్యంత నిర్లక్ష్యమైన చర్య. అత్యంత రద్దీ గల రహదారి అలాగే ఇరుకుగా ఉండడంతో ప్రయాణికులు చాలా భయాందోళనలతో ప్రయాణించాల్సిన పరిస్థితి. మరి గత ఐదు సంవత్సరాలుగా ప్రజా సంఘాలు అలాగే స్వచ్ఛంద సంస్థలు, ఎంతోమంది ఈ యొక్క కలవర్టులు నిర్మాణం చేపట్టాలని ఎన్నోసార్లు నిరసనలు తెలియజేసి మరి కలెక్టర్, అధికారులు దృష్టికి కూడా తీసుకెళ్లారు. అయినా సరే ఫలితం లేకపోయింది ఈమధ్య రోడ్లు వేస్తామని చెప్పేసి చుట్టూ పెద్ద గొయ్యిలు తవ్వేసి ప్రయాణికులకు ఎటువంటి హెచ్చరిక బోర్డులు పెట్టకుండా ఇలా ఓపెన్గా వదిలేసారు .పండగ సమయంలో ఎంతోమంది ఈ రోడ్డు మీద అవగాహన లేనివారు, కొత్తవారు రాత్రి పూట ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉంది. గతంలో మరి వెంకన్నపాలెం చెందిన గోవింద మాస్టారు చాలాసార్లు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది అలాగే స్పిరిట్ ఆఫ్ సర్వీస్ ఆధ్వర్యంలో రాత్రిపూట కనిపించేటట్లు రేడియం బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది . అవి కూడా ఈ రోడ్డు పనులు చేసేటప్పుడు అధికారులు జేసీబీ తో తీసేయ్యడమే కాకుండా మళ్ళీ పెట్టకపోవడం అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉంటున్నారో అర్థమవుతుంది. అయినా సరే మరల స్పిట్ ఆఫ్ సర్వీస్ ఆధ్వర్యంలో రేడియం స్టిక్కర్ల డేంజర్ రిబ్బన్లతో పాటు మరలా తీసేసిన బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సరిపల్లిపాలెంలో హెూం మంత్రి అనిత ఇంటి వద్ద ఘనంగా భోగి వేడుకలు



**పాయకరావుపేట, జనవరి 14 మనం :** నక్కపల్లి మండలం, సరిపల్లి పాలెంలో హెూం మంత్రి వంగలపూడి అనిత ఇంటి వద్ద భోగి పండుగ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భోగి పర్వదినం సందర్భంగా మంత్రి నివాసం పండుగ వాతావరణంతో కళకళలాడింది. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన భోగి వేడుకల్లో భాగంగా కేరళ డ్రమ్స్ బృందంతో డప్పు వాయించి హెూం మంత్రి అనిత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హరిదాసు కీర్తనలు, డూ డూ బసవన్నల ప్రదర్శనలతో మంత్రి నివాసం సందడిగా మారింది. ప్రత్యేక ఆకర్షణగా కేరళ కళాకారుల నృత్య ప్రదర్శనలు సందర్శకులను అలరించాయి. స్థానిక నాయకులు సరదాగా స్టెప్పులు వేయడంతో వేడుకల ఉత్సాహం మరింత పెరిగింది. పేట నియోజకవర్గ నాయకులతో కలిసి మంత్రి అనిత సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించిన నేపథ్యంలో ముగ్గుల పరిశీలన సందర్భంగా కుమార్తెతో కలిసి మంత్రి అనిత ముగ్గు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే సంప్రదాయంగా ఎడ్ల బండిని తోలి గ్రామీణ సంస్కృతిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి పండుగ వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు జీవితంతో విడదీయరాని పండుగ అని పేర్కొన్నారు. పాత కష్టాలను వదిలి, కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ భోగి పండుగ రాష్ట్ర ప్రజలకు మంచి ఫలితాలు తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తూ పాలన సాగిస్తున్నారని మంత్రి అనిత తెలిపారు.

## ఆదివాసి సాంప్రదాయల నడుమ సంక్రాంతి పండగ



**అనంతగిరి జనవరి 14 మనంన్యూస్ :** మండలంలో ఆదివాసీ ప్రజలు ఆదివాసి ఆచారా సాంప్రదాయలోబడి ఆదివాసి దింసా నృత్యాలతో ఆనంద సంతోషాలతో ఆదివాసు సంక్రాంతి పండగ జరుపుకున్నారు. ఆదివాసి సంక్రాంతి పండగ యొక్క ప్రత్యేకత సంక్రాంతి పండగ ఆదివాసి రైతులు సంవత్సరాల నుండి అహర్నిశలు శ్రమించి ఎండకు వానకు కష్టబడి చేసిన పంట అటవీ ఉత్పత్తులు చేతికి వచ్చిన సందర్భంలో అలాగే ఆదివాసి రైతులు రైతు కూలీలు ఆనందమె హద్దుగా విత్తిన విత్తనాలు మొలకలు నుండీ పంట పండి చేతులో వచ్చేవరకు గ్రామాదేవతలు ఎంతో కరుణ కటాక్షంతో పంట ఇచ్చిందని అలాగే ఆయురారోగ్యాలతో ఉండడానికి గ్రామాదేవత కారణ భూతం అని నమ్మి దాహన బలులు అర్పిస్తూ గ్రామాదేవతను కొలుస్తూ స్మరించు కొంటూ 3రోజులుగా పండగ జరుపుకుంటారని తెలిపారు.

## క్రీడలు మానసిక ఆరోగ్యానికి దోహదం
### -సర్పంచ్ సూర్యనారాయణ



**చీడికాడ మనం ప్రతినిధి :** క్రీడలో మానసిక ఆరోగ్యానికి దోహదపడ తాయని మండలంలోని జి కొత్తపల్లి సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జి కొత్తపల్లిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు ఆయన వంతు సహకారంగా 2000 విరాళాన్ని అందజేశారు. అనంతమైన మాట్లాడుతూ యువత క్రీడలు పట్ల దృష్టి పెట్టాలని క్రీడలు ఆరోగ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలకు సహకరిస్తాయని, క్రీడల్లో విజేతలు అయితే కుటుంబీకులతో పాటు గ్రామానికి పేరు వస్తుందని, అది గమనించి యువత క్రీడల పట్ల దృష్టి పెట్టి శ్రద్ధగా ఆడాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## భోగి భాగ్యాలు పాడేరు గుడివాడ చావడిలో భోగిమంట



**అల్లూరి జిల్లా పాడేరు మనం జనవరి 14 :** భోగభాగ్యాల భోగితో మూడు రోజుల ముచ్చటైన సంక్రాంతి వేడుకలు జిల్లాలలో ఆరంభమయ్యాయి గ్రామ పెద్దలతో పాటు యువకులు అడవుల నుంచి సేకరించిన కర్రలు దుంగలను గ్రామాలకు ముందుగానే చేర్చారు మంగళవారం రాత్రే పలు ప్రాంతాల్లో భోగిమంటలు భోగి మంటలు వేశారు సాయంత్రం నుంచి గిరిజనులు తమ సాంప్రదాయ వాయిద్యాలు భక్తిశ్రద్ధలతో సంకులమ్మ తల్లిని ప్రత్యేక పూజలు చేసి. అనంతరం గుడివాడ సంకులమ్మ తల్లి గుడి పూజారి కుడి చిన్నబ్బాయి పూర్వం పెద్దలు ఊరిలో బారికి చేత దండోరా వేయించి గ్రామస్తులు అందరూ భోగి మంట దగ్గరకు వచ్చిన తర్వాత పూజారి భోగిమంటను వెలిగిస్తారు ఇలా గుడివాడ గ్రామ పెద్దలు గ్రామస్తులు మూడు రోజులపాటు ఈ భోగి చలిమంటను కాస్తారు

## ప్రజలందరూ భోగభాగ్యలతో సంతోషంగా ఉండాలి
### -వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన దారెల సర్పంచ్ పాండురంగ స్వామి



**ముంచంగి పుట్టు మనం ప్రతినిధి జనవరి 14:** అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ కేంద్రం దారెలా గ్రామంలో గ్రామస్తులు వృద్ధులతో కలిసి టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి సంక్రాంతి సంబరాలు జరుపుకోన్నారు.ఈ సందర్భంగా వృద్ధులకు చీరలు రగ్గలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం టీడీపి డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని బోగా భాగ్యలు కలిగి సిరి సంపాదలు ప్రసాదించాలని ప్రతి ఒక్కరికి సిరి సంపాదలు కలిగి ప్రజలందరూ సుశాంపనంగా విరాజల్లాలని ఆకాక్షిస్తూ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చవిటియా గోపాలం,తాంగుల మాణిక్యం,చంద్ర ప్రకాష్,సమారెడ్డి ఆనందరావు పాల్గొన్నారు

# భోగి మంటల వెలుగుల్లో జిగేలుమన్న సింహగిరి





**సింహాచలం, మనం ప్రతినిధి జనవరి 14 :** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో భోగి పర్వదినం సందర్భంగా అపూర్వ వైభవంతో దర్శనమిచ్చింది. ధనుర్మాస పుణ్యకాలంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన భోగి వేడుకలు భక్తుల మనసులను పరవశింపజేశాయి.వేకువజాము నుంచే నీలిమేఘంలా భక్తుల ప్రవాహం సింహగిరిని కమ్మేయడంతో ఆలయ ప్రాంగణమంతా "గోవింద గోవిందా" అనే నామస్మరణతో మార్మోగింది. స్వామివారి సన్నిధి వద్ద భక్తుల హృదయాల్లో భక్తి జ్వాలలు వెలిగాయి. శాస్త్రోక్తంగా భోగి మంటలు , ధనుర్మాస చలిని, అజ్ఞానాంధకారాన్ని తొలగించే ప్రతీకగా స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ ఆధ్వర్యంలో, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో భోగి మంటలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. సుజాత సంప్రదాయబద్ధంగా భోగి మంటలను వెలిగించి స్వామివారి అనుగ్రహాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సింగం రాధ, ఏఈఓ కె. తిరుమలేశ్వరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.పల్లె సీమల సౌందర్యం సింహగిరిపై గ్రామీణ వైభవం పట్నం వాసులకు పల్లెటూరి మాధుర్యాన్ని పరిచయం చేసేలా ఆలయ అధికారులు చేసిన ఏర్పాట్లు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. వరి కుప్పలు, గడ్డి మేటలు, చెరకు గడలు, పూరి గుడిసెలు, ఎడ్ల బండ్లు, కుమ్మరి కళా ప్రదర్శనలు, గంగిరెద్దుల విన్యాసాలు, తప్పెటగుళ్ల మోత, జంగమ దేవరల దీవెనలు, హరిదాసుల కీర్తనలు ఇవన్నీ కలసి సింహగిరిని అచ్చమైన పల్లెటూరిలా మార్చాయి.రంగురంగుల రంగవల్లికలు, ముత్యాల ముగ్గులతో ఆలయ ప్రాంగణం వైకుంఠాన్ని తలపించింది. చిన్నారులకు భోగి పళ్ళ పోయడం, వారి నృత్య ప్రదర్శనలు ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి."సామాన్య భక్తుడే వీఐపీ"సేవా దృక్పథనికి నిదర్శనం,భక్తుల రద్దీ దృష్ట్యా సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఈవో ఎన్. సుజాత గారు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వీఐపీలను సైతం నీలాద్రి గుమ్మం నుంచే దర్శనానికి అనుమతిస్తూ, క్యూలైన్లలో ఉన్న సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించారు.క్యూలైన్లలో మంచినీటి సదుపాయాలు, అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ భక్తుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంది.నిత్య అన్నదానం పండుగ రుచులతో భక్తుల తృప్తి కలిగే విధముగా దర్శనం అనంతరం స్వామివారి నిత్య అన్నదానంలో భాగంగా భోగి పండుగ వంటకాలు -- బూరెలు, పులిహోర, రుచికరమైన కూరలతో కూడిన అన్నప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. భక్తులు ఆనందంగా స్వీకరించి తృప్తిగా వెనుదిరిగారు.

**ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులసమర్థనిర్వహణ**

భక్తుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణలో గోపాలపట్నం లా అండ్ ఆర్డర్ సీఐ సన్యాసినాయుడు, ట్రాఫిక్ సీఐ సురేష్ తమ సిబ్బందితో కలిసి విశేష కృషి చేశారు. ఘాట్ రోడ్డులోనూ, ఆలయ పరిసరాల్లోనూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించారు.మొత్తంగా, భోగి పర్వదినం నాడు సింహగిరిపై నెలకొన్న పండుగ వాతావరణం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవం భక్తులకు ఒక అపూర్వమైన, మరపురాని అనుభూతిని అందించింది.సింహాద్రి అప్పన్న కృపతో భక్తుల హృదయాల్లో భక్తి జ్యోతి మరింత ప్రకాశించింది

# నిబంధనలకు విరుద్ధంగా కోడిపందేలు





## స్పందించని పోలీసులు!!?

**నక్కపల్లి మనం ప్రతినిధి :** పోలీసులు నిబంధనలను వ్యతిరేకించి కోడిపందాలు బల్లాట జోరుగా నిర్వహించిన సంఘటన అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం లో చోటుచేసుకుంది.నక్కపల్లి మండలం వేంపాడు గ్రామంలో బుధవారం జోరుగా కోడి పందాలు నిర్వహించారు. ఇంత జరుగుతున్న అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం అంతు చిక్కడం లేదు . ఒకపక్క అనకాపల్లి జిల్లా ఎస్పీ లాటరీ బల్లలు కోడిపందాలు పేకాట గుండాట బళ్లాట ఆడిన కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ పోలీసువారి మాటలు ఉల్లంఘించి జోరుగా పందాలు. మరియు గుళ్ల ఆటలు నిర్వహకులు నిర్వహిస్తున్నా స్థానిక పోలీసులు పట్టించుకోకపోవడంలో పలు అనుమానాలు తావిస్తున్నాయి. పందాలు బల్లాట బరిలో చోటా మోటా నాయకులు దిగి దగ్గరుండి మరి నిర్వహిస్తున్న అధికారులు మౌనముద్ర దాల్చడం లో ఆంతర్యం అంతచికడం లేదు. అధికారుల ఆదేశాలను అటకెక్కించి యదేచ్చగా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీసులు స్పందించడం లేదంటే ప్రకటనలకు అమలుకు తేడా కనిపిస్తుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిరోధించాలని పలువురు కోరుతున్నారు.

## పండగలు మన సంస్కృతికి ప్రతిబింబాలు

**రాయికల్, జనవరి 14 :** పండుగలు మన సంస్కృతికి ప్రతిబింబాలని అల్లిపూర్ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ అన్నారు. బుధవారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు యువత చిన్నారులు రంగవల్లిలో పాల్గొని రంగురంగుల ముగ్గులను వేశారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం భోగి మంటలు ఏర్పాటు చేశారు.ఈ నాయకులు మహిళలు యువతులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు

విజయనగరం జిల్లాలో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించే కోడి పందాలు, పొట్టేలు పందాలు, పేకాటలు ఇతర జూద క్రీడల పై జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.సంక్రాంతి పండగ పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా జిల్లా పోలీసులు చేపట్టిన ముందస్తు చర్యలు సత్ఫలితాలిచ్చాయన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శించి, గ్రామ పెద్దలు, స్థానికులతో సమావేశాలు ఏర్పాటు చేసి, సంక్రాంతి పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించవద్దని, గ్రామాలకు చెడ్డ పేరును తీసుకురావద్దని, సంక్రాంతి పండగను సంప్రదాయ రీతిలో నిర్వహించుకోవాలని, పోలీసుశాఖకు సహకరించాలని కోరామన్నారు. నిబంధనలు అతిక్రమించి, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే,




వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు. గ్రామ శివారు ప్రాంతాల్లో డ్రోన్ లతో నిఘా పెట్టామని, పోలీసు, రెవెన్యూ అధికారులతో సంయుక్తంగా ప్రత్యేకంగా మండల స్థాయిలో బృందాలను కూడా ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.డెంకాడ మండలం మోపడ గ్రామ శివార్లలో పేకాట అడుతున్న వారిపై డెంకాడ పోలీసులు రైడ్ చేసి, పేకాట అడుతున్న వారిపై కేసు నమోదు చేసి, 5మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.50,540/- ల నగదు సీజ్ చేసామన్నారు.ఎల్.కోట మండలం భీమాలి గ్రామ శివార్లలో పేకాట అడుతున్న వారిపై ఎల్.కోట పోలీసులు రైడ్ చేసి, పేకాట అడుతున్న వారిపై కేసు నమోదు చేసి, 15మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.37,890/- ల నగదు సీజ్ చేసామన్నారు.ఎస్.కోట మండలం ఎస్.కోట గ్రామ శివార్లలో పేకాట అడుతున్న వారిపై ఎస్.కోట పోలీసులు రైడ్ చేసి, పేకాట అడుతున్న వారిపై కేసు నమోదు చేసి, 5మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.10,880/- ల నగదు సీజ్ చేసామన్నారు.వంగర మండలం కొత్తవలస గ్రామ శివార్లలో పేకాట అడుతున్న వారిపై వంగర పోలీసులు రైడ్ చేసి, పేకాట అడుతున్న వారిపై కేసు నమోదు చేసి, 7మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.6,860/- ల నగదు సీజ్ చేసామన్నారు.గజపతినగరం మండలం ఎం.కొత్తవలస గ్రామ శివార్లలో పేకాట అడుతున్న వారిపై గజపతినగరం పోలీసులు రైడ్ చేసి, పేకాట అడుతున్న వారిపై కేసు నమోదు చేసి, 6మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.2,020/- ల నగదు సీజ్ చేసామన్నారు.సంక్రాంతి పండగ పేరుతో కోడి పందాలు, పొట్టేలు పందాలు, పేకాటలకు దూరంగా ఉండాలని, పండగను సంప్రదాయరీతిలో నిర్వహించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని ప్రజలకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ మరోసారి ప్రజలకు సూచించారు.

## ఊడా లేఅవుట్ రెసిడెన్సిలో భోగి సంబరాలు



**గాజువాక మనం ప్రతినిధి. :** మద్రిపాలెం ఊడాలేఅవుట్ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు వాసు, కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు రవి ఆధ్వర్యంలో భోగి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలు ఒక ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అధ్యక్షులు వాసు మాట్లాడుతూ భోగి పండుగ ఎంత సంతోషంగా జరుపుకుంటే కుటుంబాలు అంత సుఖసంతోషాలతో ఉంటాయని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.



## ఆకట్టుకున్న సందేశాత్మక ముగ్గు

**జగిత్యాల,జనవరి 14 :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జగిత్యాలలో జరిగిన ముగ్గుల పోటీలలో జగిత్యాల కు చెందిన యూట్యూబర్ దేశవేని మమత రైతు లేనిదే రాజ్యం లేదు...జవాన్ లేకపోతే దేశానికి రక్షణ లేదు అనే నినాదంతో పలు రకాల అందమైన రంగులతో వేసిన ముగ్గు పలువురి ప్రశంసలను అందుకుంది. ముగ్గులో సందేశాన్ని చూపించడం తనకు చాలా ఆనందంగా ఉందని, వివిధ రకాలైన అందమైన ముగ్గులు వేయడం తన అభిరుచి అని మమత అన్నారు.

## అనకాపల్లి మండలంలో కోడిపందాలు, జూదంపై పోలీసుల ఉక్కుపాదం



**అనకాపల్లి,మనం ప్రతినిధి జనవరి 14:** సంక్రాంతి పండుగ వేళ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలపై అనకాపల్లి రూరల్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. బుధవారం అనకాపల్లి రూరల్ సీఐ జి.అశోక్ కుమార్, ఏఎస్సై సత్యనారాయణ తమ సిబ్బందితో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ముందస్తు సమాచారంతో పోలీసులు వెంకుపాలెం, సుందరయ్యపేట మొండిపాలెం గ్రామ శివార్లలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పట్టుబడిన వివరాలు ఇలా ఉన్నాయి:వెంకుపాలెం గ్రామం: ఇక్కడ పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.2,900/- నగదు స్వాధీనం చేసుకున్నారు.సుందరయ్య పేట గ్రామం: ఇక్కడ నిర్వహించిన దాడిలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రెండు పందెం కోళ్లు మరియు రూ.2,100/- నగదు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా కోళ్లకు కత్తులు కట్టే వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకోన్నారు. మొండిపాలెం గ్రామ శివారులో నిర్వహించిన దాడిలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రెండు పందెం కోళ్లు మరియు రూ.1,000/- నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడైనా జూదం, కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.



## యువతలో చైతన్యం కోసమే ‘విజిబుల్ పోలీసింగ్ణ క్రీడలు

**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి (నాతవరం) మనం ప్రతినిధి జనవరి 14:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ మరియు అసాంఘిక కార్యకలాపాల నివారణే ధ్యేయంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు ఉత్సాహంగా ముగిశాయి. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో మాధవనగరం, నాతవరం మరియు గంగవరం గ్రామాల్లో ‘విజిబుల్ పోలీసింగ్ణ కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలను నిర్వహించారు.స్థానిక యువత కోసం వాలీబాల్ మరియు క్రికెట్ టోర్నమెంట్‌లను ఏర్పాటు చేశారు.పండుగ సమయాల్లో యువత చెడు మార్గాల వైపు మళ్లకుండా, క్రీడల ద్వారా క్రమశిక్షణ మరియు సోదరభావాన్ని పెంపొందించడం. అలాగే గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా నిఘా ఉంచడం.నర్సీపట్నం రూరల్ ఇన్ స్పెక్టర్ రేవతమ్మ, ఎస్సై వై.తారకేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దల సహకారంతో ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కోరారు. యువత క్రీడల్లో రాణించడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. గ్రామ పెద్దలు ఈ చొరవను అభినందిస్తూ, పోలీసుల విజిబుల్ పోలీసింగ్ వల్ల ప్రజల్లో భద్రతా భావం పెరిగిందని హర్షం వ్యక్తం చేశారు.



## నర్సింగ్ హాస్టల్ వార్డెన్‌ను ఉద్యోగంలో నుంచి తొలగించాలి

**జగిత్యాల,జనవరి 14 :** సంక్రాంతి పండుగకు విద్యార్థినిలను సొంత ఊళ్లకు వెళ్లనీయకుండా నిర్బందించిన జగిత్యాల ప్రభుత్వ నర్సింగ్ హాస్టల్ వార్డెన్ను ఉద్యోగంలో నుంచి తొలగించాలని మాజీ కౌన్సిలర్, జిల్లా బిసి సంఘ మహిళ అధ్యక్షురాలు అరవ లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు విద్యార్థినిలను సొంత ఊళ్లకు పంపించకుండా వారి ఫోన్లను లాక్కోవడం అమానుషమని, హిందువుల పండుగల విషయంలో వ్యత్యాసాలు చూపించడం సరికాదన్నారు.

## ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

**వెల్లటూర్, జనవరి 14 :** వెల్లటూర్ మండల కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే వార సంతలో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐఐ ఉదయ్ కుమార్ అన్నారు. వెల్గటూర్ మండల కేంద్రంలో బుధవారం ఉదయం రహదారులపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తోపుడుబండ్ల నిర్వహకులతో ఆయన మాట్లాడారు. రోడ్డుపై వ్యాపారాలు పెట్టడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని, రహదారులపై ఎవరైనా తోపుడు బండ్లు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



**కవిటి మనం న్యూస్ :**కవిటి మండలం ప్రగడపుట్టుగ గ్రామంలోని కోదండ రామాలయంలో జరిగిన గోదా కల్యాణాము అంగరంగ వైభవంగా జరిగినది ఈ కార్యక్రమంలో విశేషముగా భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు





**కవిటి మనం న్యూస్ :** కవిటి మండలం ప్రగడ పుట్టుగ గ్రామంలో కోదండ రామాలయంలో జరిగిన గోదా కళ్యాణం సందర్భంగా హాజరైన ప్రభుత్వ వి ప్ ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బెందాళం అశోక్ గ్రామస్తులతో ఆత్మీయంగా కలిశారు

## పాడి రైతులకు పాలు క్యాన్లు పంపిణీ



**చోడవరం : మనం ప్రతినిధి :** జనవరి 14, ది. గోవాడ పాల ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యులైన పాడి రైతులకు ఐదు లీటర్ల పాలు క్యాన్లను అధ్యక్షురాలు ఏడువాక సత్యవతి చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. సంక్రాంతి బోనస్ కింద 265 మంది సభ్యులకు రూ. 350 ల విలువైన స్టీల్ క్యాన్లు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వై. ప్రసాద్ నాయుడు, ఏడువాక సత్యారావు, ప్రసాద్, కార్యదర్శి బోకం ఈశ్వరరావు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



పుట్టగొడుగుల్లా వీధికొక బెల్ట్ షాపు.!??

అనధికారికంగా బెల్ట్ షాపులకు తరలిపోతున్న మద్యం!??

చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ !??పండగ చేసుకుంటున్న మద్యం వ్యాపారులు...!??

# గ్రామాల్లో బెల్టు జోరు

**బుచ్చయ్యపేట/అనకాపల్లి. మనం ప్రతినిధి జనవరి 14:** ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ మంత్రి బెల్ట్ షాపులు లేకుండా చూడాలని బెండ్స్ షాప్ లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేస్తున్నా. ఈ ప్రాంత ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోవడంతో మద్యం షాపుల నిర్వాహకులు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా విక్రయాలు చేస్తూ వారి వ్యాపారాలను మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లే విధంగా చేస్తున్నారు. వీటిని నిరోధించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారని విమర్శలు లేకపోలేదు. అనకాపల్లి జిల్లా బుచియ్యపేట మండల వ్యాప్తంగా ఉన్న 35 పంచాయతీ పరిధి గ్రామాలలో అనధికారికంగా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా ఉన్నప్పటికీ వాటిని నియంత్రించడంలో సంబంధించిన ఎక్సైజ్ శాఖ అధికారులు విఫలమయ్యారనే చెప్పవచ్చు.. అధికారుల నిద్ర వ్యవస్థ కారణంగా కిరాణా షాపుల పేరుతో 24 గంటలు పాటు గ్రామాలలో మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. వైన్ షాప్ యజమానుల ప్రోత్సాహం, అధికారులకు అందుతున్న నెల నెల మామూలతోనే బెల్ట్ షాపులు దందా అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కల్తీ మద్యం అధిక ధరల దోపిడీతో పాటు మద్యానికి బానిసై యువత మృత్యువాత పడడం, మహిళలపై వేధింపులు వంటి సామాజిక సమస్యలకు దారితీస్తున్న ఈ బెల్ట్ షాపులపై ప్రభుత్వం తక్షణమే ఉక్కు పాదం మోపాలని స్థానిక మండల ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని గున్నెంపూడి, పెద్ద మదిన, తురకలపూడి, మల్లం, పెదపూడి తదితర గ్రామాలలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా ఏర్పాటు చేస్తూ విచ్చలవిడిగా మద్యం మాఫియా రెచ్చిపోతుంది. నివాస గృహాలు, కిరాణా షాపులునే బెల్ట్ షాపులు గా మార్చి 24 గంటలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుపుతూ మద్యం బాటిల్ పై అదనంగా 30 రూపాయల నుంచి 50 రూపాయల వరకు వసూలు చేస్తూ వ్యాపారస్తులు లాభాలు దండుకుంటున్నా ఎక్సైజ్ శాఖ సిబ్బంది చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మద్యం వ్యాపారాలను అరికట్టడం లో విఫలం అయ్యారని చెప్పవచ్చు. ఇకనైనా గ్రామాలలో పండగ వాతావరణం తీర్థాలు జరుగుతున్న నేపథ్యంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతాయని ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో విచ్చలవిడి మద్యం సమకాలను అరికట్టకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్

## జిల్లా గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రఘు



**కోరుట్ల, జనవరి 14 :** వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా మెట్‌పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు నియమితులయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి ఉరుమండ్ల మహేష్ బుధ వారం తెలిపారు.జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడ అభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి, యువ క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు డాక్టర్ రఘు కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తూ ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడను మరింత ప్రోత్సహించేందుకు డాక్టర్ రఘు చిట్నేని సలహాలు, సూచ నలను పాటిస్తామని తెలిపారు.డాక్టర్ రఘు నియామకం పట్ల అసోసియేషన్ సభ్యులు, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా నియమితు లైన డాక్టర్ రఘు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసి యేషన్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# మీ భూమి మీదేనా?



ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ 9640466464

తెలంగాణ రెవెన్యూ వ్యవస్థలో నేడు జరుగుతున్న పరిణామాలు సామాన్య పౌరుడి నిద్రను హరించేవిగా మారాయి. ఇది కేవలం ఒక సాంకేతిక లోపమని చెప్పి తప్పించుకునే పరిస్థితి కాదు. భూమి హక్కుల విషయంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు వ్యవస్థాత్మక దుర్వినియోగం, నిర్లక్ష్యం, అనుమానాస్పద చర్యల శ్రేణిగా ప్రజల్లో బలమైన అభిప్రాయం ఏర్పడుతోంది. ఒకప్పుడు కబ్జాలు కళ్లముందే జరిగేవి, నేడు కంప్యూటర్ స్క్రీన్ వెనుక జరిగే మార్పులు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

**నిద్రలేపుతున్న నిజాలు:**

డిజిటలైజేషన్ పేరుతో తీసుకొచ్చిన సంస్కరణలు పారదర్శకతను పెంచాల్సిన బదులు, కొన్ని సందర్భాల్లో అక్రమాలకు కొత్త మార్గాలు తెరిచాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చలానాల సవరణలు, రికార్డుల మార్పులపై అనేక ఫిర్యాదులు రావడం తేలికగా తీసుకునే అంశం కాదు. భూమి రికార్డులు పూర్తిగా భద్రమనే నమ్మకం సామాన్యుడిలో క్రమంగా క్షీణిస్తోంది. ఈ రోజు నా పేరు ఉన్న భూమి, రేపు అలాగే ఉంటుందా? అన్న సందేహం రైతు గుండెల్లో నాటుకుపోతోంది.

**చట్టాల ఆత్మకు విరుద్ధంగా సాగుతున్నాయా రిజిస్ట్రేషన్లు?**

రిజిస్ట్రేషన్ చట్టం1908లోని సెక్షన్ 17 ఉద్దేశ్యాన్ని పక్కనపెట్టి, క్షేత్రస్థాయిలో సాంకేతిక లోపాలను ఆసరాగా చేసుకుని వ్యవహారాలు నడుస్తున్నాయన్న ఆరోపణలు తీవ్రమైనవే. చలానాల మార్పులు, అనుమానాస్పద పత్రాల వినియోగం వంటి చర్యలు భారతీయ న్యాయ సంహితలోని మోసం, నకిలీ పత్రాల సృష్టి, ఫోర్జరీ నిబంధనల పరిధిలోకి వచ్చే అవకాశముందని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు, చట్టపరమైన గంభీర పరిణామాలకు దారితీయగల అంశం. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన సెక్షన్ 22-ఏ నిషేధిత జాబితా అమలుపై కూడా అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో కొందరు రైతుల పట్టా భూములను ఆ జాబితాలో చేర్చినట్లు వచ్చిన ఫిర్యాదులు రాజ్యాంగం కల్పించిన ఆస్తి హక్కును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయన్న భావనకు దారి తీస్తున్నాయి. నిబంధనలు ప్రజల రక్షణ కోసం ఉంటాయా, లేక వేధింపుల సాధనంగా మారాయా అన్న సందేహం తలెత్తడం వ్యవస్థకు సిగ్గుచేటు.

**డిజిటల్ భద్రత కూలిపోతుందా?**

డిజిటల్ భద్రత అంశం అత్యంత ఆందోళనకరం. సమాచార సాంకేతిక చట్టం2000 ప్రకారం ప్రభుత్వ దత్తాంశానికి కఠినమైన భద్రతా ప్రమాణాలు ఉండాల్సి ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో నియంత్రణలు బలహీనంగా ఉన్నాయన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. అనధికారికంగా ప్రభుత్వ సర్వర్లలో మార్పులు జరిగితే, అది తీవ్రమైన సైబర్ నేరంగా పరిగణించబడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లక్షలాది రైతుల వ్యక్తిగత వివరాలు, భూమి హక్కుల సమాచారం ప్రమాదంలో పడుతోందన్న భావనను ప్రభుత్వం తేలికగా విస్మరించలేదు. తహసీల్దార్లు, రిజిస్ట్రేషన్ అధికారులు తమ బాధ్యతలను కేవలం సంతకాల వరకే పరిమితం చేయడం సరిపోదు. చలానాల చెల్లింపులు, డిజిటల్ ఎంట్రీలు, బ్యాంకు ధ్రువీకరణలు అన్నింటినీ సమగ్రంగా పరిశీలించాల్సిన బాధ్యత ఉందన్న వాస్తవాన్ని విస్మరించడం నేరపూరిత నిర్లక్ష్యంగా భావించే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సమగ్ర ఆడిట్ జరగకపోవడం వెనుక ఉన్న కారణాలపై కూడా లోతైన విచారణ అవసరం.

**వ్యక్తులకాదు..**
**వ్యవస్థకే విచారణ అవసరం!**

మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం కింది స్థాయి సిబ్బందిని బలికొట్టి చేతులు దులుపుకునే ధోరణిని వీడాలి. ఇది వ్యక్తుల సమస్య కాదు వ్యవస్థలోని లోపాలు, అనుమానిత కుమ్మక్కులపై సమగ్ర న్యాయపరమైన తనిఖీ అవసరం. అక్రమ రిజిస్ట్రేషన్లను చట్టబద్ధంగా రద్దు చేయడం, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని బాధ్యుల నుండి రికవర్ చేయడం, బ్యాంకు సర్వర్ ఆధారిత స్వయం ధ్రువీకరణ వ్యవస్థను అమలు చేయడం వంటి కఠిన నిర్ణయాల ద్వారానే ప్రజల్లో మసకబారిన నమ్మకాన్ని పునరుద్ధరిం చవచ్చు. లేదంటే.. మీ భూమి మీదేనా? అన్న ప్రశ్న రేపు ప్రతి ఇంటి ముందూ నిలబడటం ఖాయం.

# ఆపత్కాలంలో ఆపద్ధర్మ ప్రధాని నందా

**జనవరి 15...నందా వర్ధంతి**

గుల్జారీలాల్ నందా పేరు ఈ తరం వారికి చాలా మంది తెలియక పోవచ్చు. అయన భారత దేశానికి రెండు సార్లు ఆపద్ధర్మ ప్రధాన మంత్రిగా భాద్యతలను చేపట్టారు. పదవిలో ఉన్న ప్రధాని ఆకస్మికంగా మరణిస్తే, లోకసభ సభ్యులు మరో నేతను ఎన్నుకుని ఆ పదవిలో సదరు నేత చేరే వరకు తాత్కాలికంగా ప్రధాని పదవిని రాజ్యాంగం ప్రకారం నిర్వహించే పదాధికారిని ఆపద్ధర్మ ప్రధాన మంత్రి అంటారు. అలా నందా మొదటి సారి 1964 లో భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మరణం తరువాత13 రోజులు (27 మే 1964 -- 9 జూన్ 1964); రెండవసారి 1966లో లాల్ బహదూర్ శాస్త్రి మరణం తరువాత (11 జనవరి 1966 -- 24 జనవరి 1966) 13 రోజులు ఈ పదవిని చేపట్టారు. గుర్జారీలాల్ నందా (జూలై 4, 1898 - జనవరి 15, 1998) నిబద్ధత కలిగిన జాతీయ రాజకీయ నాయకుడు, ఆర్థికవేత్త. కార్మిక సమస్యలపై ప్రత్యేకంగా కృషిచేసిన వ్యక్తి. రెండు పర్యాయములు భారతదేశ తాత్కాలిక ప్రధాన మంత్రిగా నెల రోజుల లోపే పదవిలో ఉన్నారు. రెండు సందర్భాలలోనూ లోకసభలో మెజారిటీ సభ్యులు కలిగి ఉన్న భారత జాతీయ కాంగ్రెస్, లోకసభ నాయకుడిని అంటే ప్రధాన మంత్రిగా కొత్త నేత ఎన్నిన్నుకునే వరకు ఈ రెండు సందర్భాలలో దేశ మలి రాష్ట్రపతి సర్వేపెల్లి రాధా కృష్ణన్ చేత ప్రమాణ స్వీకారం చేయించ బడి, పరిపాలన బాధ్యతలు చేపట్టారు.

1997లో అతనికి భారత రత్న పురస్కారం స్వీకరించారు.

గుల్జారీలాల్ నందా 1898 జూలై 4న బ్రిటిష్ ఇండియాలో అవిభాజ్య పంజాబ్ ప్రాంతములోని సియాల్‌కోట్ (ప్రస్తుతము పంజాబ్ (పాకిస్తాన్)లో ఉన్నది) పంజాబీ హిందూ కుటుంబంలో జన్మించారు. లాహోర్, అమృత్‌సర్, ఆగ్రా, అలహాబాద్ లలో విద్యాభ్యాసం చేసారు.ఆయన1920-1921 వరకు ఈయన అలహాబాద్ విశ్వవిద్యాల యములో కార్మిక సమస్యలపై పరిశోధన చేశారు. 1921 లో బొంబాయిలోని నేషనల్ కాలేజీలో ఆచార్య పదవిని పొందారు. అదే సంవత్సరము బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమములో పాల్గొన్నారు. 1922లో అహమ్మదాబాద్ టెక్స్‌టైల్



కార్మిక సంఘము కార్యదర్శిగా చేరి 1946 వరకు అందులోనే కొనసాగారు. 1932లో సత్యాగ్రహము చేసి జైలు కెళ్లారు. మరలా 1942 నుండి 1944 వరకు జైలులో గడిపారు.రిజిస్టరు కాబడిన "అలహాబాదు విశ్వ విద్యాలయ పూర్వ విద్యార్థుల అసోసియేషను విడుదలచేసిన 42 సభ్యుల జాబితాలో "గర్వపడ వలసిన పూర్వ విద్యార్థి" గా గౌరవింప బడ్డారు. 1937లో బ్రిటిష్ ప్రభుత్వంలో బొంబాయి శాసనసభకు ఎన్నికైనారు. తరువాత 1937 నుండి 1939 వరకు బొంబాయి ప్రభుత్వంలో పార్లమెంటు సెక్రటరీ గా (కార్మిక, ఎక్సైజ్ శాఖలు) సేవలనందించారు. 1946 నుండి 1950 వరకు బొంబాయి ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు అతను రాష్ట్ర శాసనసభలో కార్మిక వివాదాల బిల్లును ప్రవేశపెట్టడంలో విజయవంతంగా నాయకత్వం వహించారు. కస్తూర్బా మెమోరియల్ ట్రస్టు లో ఒక ట్రస్టీగా తన సేవలను అందించారు. హిందూస్థాన్ మజదూర్ సేవక్ సంఘ్ కు సెక్రటరీగా, బొంబాయి హౌసింగ్ బోర్డు కు చైర్మన్ గా పని చేశారు. జాతీయ ప్లానింగ్ కమిటీలో సభ్యుడుగా ఉన్నారు. "ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ను నిర్వహించడంలో ముఖ్యపాత్ర వహించి, తరువాత ఆ సంస్థకు అధ్యక్షునిగా భాధ్యతలు చేపట్టారు.1947లో నందా జెనీవా, స్విడ్జర్లాండ్ దేశాలలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సభలకు ప్రభుత్వ ప్రతినిధిగా హాజరయ్యారు. ఆ సమావేశంలో "ఫ్రీడం ఆఫ్ అసోసియేషన్ కమిటి"లో పనిచేస్తూ, స్వీడన్, ఫ్రాన్స్, స్విడ్జర్లాండ్, బెల్జియం, యు.కె దేశాలను సందర్శించి ఆ దేశాలలో గల కార్మికులు, వారి గృహ పరిస్థితులను అధ్యయనం చేసారు.మార్చి 1950లో భారత ప్లానింగ్ కమీషన్ లో వైస్ చైర్మన్ గా చేరారు. 1951 సెప్టెంబరులో అతను భారత ప్రభుత్వంలో ప్లానింగ్ మంత్రిగా నియమింప బడ్డారు. ఆయనకు వ్యవసాయం, విద్యుత్ శాఖలను కూడా అదనంగా కేటాయించారు. 1952 సార్వత్రిక ఎన్నికలలో బొంబాయి నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తిరిగి ప్లానింగ్, వ్యవసాయం, విద్యుత్ శాఖలకు మంత్రిగా నియమితుడయ్యారు. 1955 లో సింగపూర్ లో జరిగిన ప్లాన్ కన్సల్టేటివ్ కమిటీకి భారతీయ ప్రతినిధులకు నాయకత్వం వహించారు. నందా 1957 ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నిక అయి కార్మిక, ఉపాధి, ప్లానింగ్ శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేసారు. 1959 లోజెనీవా జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశాలలో పాల్గొన్నారు. తరువాత ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్మంగా భాధ్యతలు చేపట్టారు. 1959లో ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, యుగోస్లేవియా, ఆస్ట్రియా దేశాలకు పర్యటించారు.నందా 1962 ఎన్నికలలో లోక్‌సభకు గుజరాత్ లోని శంబర్ కాంత నియోజకవర్గం నుండి తిరిగి ఎన్నికయ్యారు. సామ్యవాద నిర్మాణం కోసం కాంగ్రెస్ ఫోరం ప్రారంభించారు.1962 -- 1963 కాలంలో కార్మిక, ఉపాధి శాఖలకు కేంద్రమంత్రిగాను, 1963 -- 1966 కాలంలో హోం మంత్రిగానూ పదవులను చేపట్టారు.1967,1971 లోక్‌సభ ఎన్నికలలో హర్యానాలోని కైతల్ నియోజవవర్గం నుండి ఎన్నికైనారు. 1970 -- 1971 కాలంలో రైల్వే శాఖకు కేంద్రమంత్రిగా సేవలనందించారు.గుల్జారిలాల్ నందా రెండు సార్లు ఆపద్ధర్మ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో చైనాతో, పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన కీలకమైన సమయంలో సమయోచితంగా పదవి నిర్వహించారు. నందా 1998 జనవరి 15న తన 99వ యేట మరణించారు.

# హుకుంపేటలో ఎక్సైజ్ అధికారులకు సంక్రాంతి కానుక బెల్టు షాపులా!?






## -విచ్చలవిడిగా బెల్ట్ షాపులు
## -చోద్యం చూస్తున్న అధికారులు!?

**హుకుంపేట మనం ప్రతినిధి:** సంక్రాంతి పండుగ అంటే పల్లెల్లో ఆనందం, పంచుకునే మనసులు కనిపిస్తారని ప్రతి ఒక్కరూ భావిస్తారు. కానీ అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం పరిధిలో మాత్రం ఈ పండుగ అర్థం వేరేలా మారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గిరిజన ప్రాంతమైన హుకుంపేటలో పేదరికం, మౌలిక సదుపాయాల లేమి ప్రజలను వేధిస్తుండగా, సంక్రాంతి పేరుతో ఎక్సైజ్ అధికారులకు బెల్టు షాపుల్లో గిఫ్టులు సిద్ధం అవుతున్నాయన్న ప్రచారం కలకలం రేపుతోంది. మండలం మొత్తం ఇప్పటికీ తాగునీరు, రహదారులు, వైద్య సదుపాయాల కొరతతో అల్లాడుతోంది. పోషకాహార లోపంతో చిన్నారులు, ఉపాధి లేమితో యువత ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో మద్యం గిఫ్టులే ప్రాధాన్యం పొందడమే ఆందోళన కలిగిస్తోంది. మద్యం కారణంగా గిరిజన కుటుంబాలు ఇప్పటికే తీవ్రంగా నష్టపోతున్నాయి. కుటుంబ కలహాలు, ఆర్థిక పతనం, విద్యకు దూరమవుతున్న పిల్లలు మండలంలో సాధారణ దృశ్యంగా మారాయి. ఇలాంటి వేళ బెల్టు షాపు సంస్కృతిని ప్రోత్సహించడం పాలనా వ్యవస్థకే ప్రశ్నార్థకంగా మారుతోంది. సంక్రాంతి గిఫ్ట్ అంటే గిరిజనులకు మౌలిక వసతులు కావాలి. పిల్లలకు విద్య, రైతుకు గిట్టుబాటు ధర, రోగికి వైద్యం కావాలి. కానీ ఇవన్నీ పక్కనబెట్టి మద్యం సీసాలే గిఫ్టుగా మారితే పాలనపై ప్రజల విశ్వాసం ఎలా నిలుస్తుంది? హుకుంపేట మండలం మొత్తానికి ఈ ప్రశ్న వర్తిస్తుంది. ఈ సంక్రాంతైనా ఒక్కసారి ఆలోచించాలి.

**బెల్టు షాపు గిఫ్టులు కాదు**

గిరిజనుల జీవితాల్లో మార్పే నిజమైన పండుగ కావాలి. ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెల్టు షాపులు లేకుండా చూడాలని బెండసపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తుంటే, ఎక్సైజ్ శాఖ మంత్రి బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్కడా బెల్ట్ షాపులు లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇటీవల విశాఖపట్నంలో సమావేశం నిర్వహించి బెల్ట్ షాపులు లేకుండా చూడాలని ఆదేశాలు సైతం జారీ చేశారు. అయినప్పటికీ మండలంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా విక్రయాలు చేస్తుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై సర్వత్ర విమర్శలు వెలుగుతున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు.

**మరో కథనం లో రేపు...!!**

# వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలి

**వెల్లటూర్, జనవరి 14 :** ప్రతి వాహన దారుడు హెల్మెట్ ధరించాలని అలాగే కారు నడిపే ప్రతి వ్యక్తి సీటు బెల్ట్ ధరించాలని వెల్లటూర్ ఎస్ఐ పి. ఉదయ్ కుమార్, అన్నారు బుధవారం మండల కేంద్రంలోని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వారసంతలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ అలైమ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు హెల్మెట్ తో పాటు సీటెబెల్ట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం చేయకూడదని వివరించారు. రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు తమ కుటుంబ సభ్యుల తో పాటు ఇతర రోడ్డు వినియోగదారుల ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రమాదాల నివారణ, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అందరూ విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, రోడ్డు భద్రతను సామూహిక బాధ్యతగా తీసుకుని "అరైవ్ అలైమ లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు గండ్ర ప్రతాప్ రావు, మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, బి సి సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, కస్తూరి మల్లేష్, కస్తూరి తిరుమల్లేష్, ఎనగందుల నరేష్, ఎర్రోళ్ల సతీష్, ఆటో యూనియన్ సభ్యులు, వ్యాపారులు, కొనుగోలుదారులు, వాహనదారులు, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి నృత్య విద్యాలయం మాస్టర్ ను అభినందించిన రాష్ట్ర మంత్రి



**టెక్కలి : జనవరి : 14 : మనం న్యూస్ :** భోగి, సంక్రాంతి సందర్భంగా టెక్కలి నియోజకవర్గం , కోట బొమ్మాళి ఇండియన్ బ్యాంక్ ఎదురుగా టిడిపి మండల అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో కోటబొమ్మాళి పట్టణానికి చెందిన శ్రీదేవి నృత్య విద్యాలయం కళాకారులు కూచిపూడి ప్రదర్శన చేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా శ్రీదేవి నృత్య విద్యాలయం కళాకారులను, మాస్టర్ కర్రి నరసింహరావును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందించారు. గత పదిహేనేళ్లుగా కూచిపూడి శిక్షణ లో ఉన్నానని ఐటీడీఏ డిపార్ట్మెంట్లో కూడా వర్క్ చేశానని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో రికార్డు కూడా వచ్చిందని మలేషియా తెలుగు అసోసి యేషన్ లో కూడా ప్రదర్శనలు ఇచ్చానని కోటబొమ్మాళి , సంత బొమ్మాళి జలుమూరు మండలాల నుంచి నృత్యం నేర్చుకోవడాని చాలా మంది మహిళలు చిన్నారులు వస్తున్నా రని నృత్య విద్యాలయానికి సొంత భవనం లేక చాలా ఇక్కట్లు పడుతున్నా మని ప్రభుత్వం నుంచి స్థలం ఇప్పించి భవనం కూడా కట్టించి ఇవ్వాలని మా స్టర్ నరసింహారావు రాష్ట్ర మంత్రి ని కోరగా కచ్చితంగా వీలైనంత తొందరగా స్థలం ఇచ్చి భవనం నిర్మించడానికి కృషి చేస్తానని మాట ఇచ్చారు...మంత్రి హామీ ఇవ్వడంతో మాస్టర్ నరసింహారావు జీవితాంతం మంత్రి అచ్చెన్నాయుడును మరిచిపోనని నరసింహారావు మనం న్యూస్ తో అన్నారు.



# సింహగిరిపై భోగి పర్వదిన శోభ - గోదా రంగనాథుల కళ్యాణ వైభవం





**సింహాచలం 14, జనవరి 2026 :** ధనుర్మాస ముగింపు వేళ, భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచల క్షేత్రంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో నేడు "శ్రీ గోదాదేవి (ఆండాళ్) - శ్రీ రంగనాథ స్వామి" వారి దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కనుల పండుగగా జరిగింది. భక్తి భావం ఉప్పొంగుతుండగా, వేద మంత్రాల ఘోష నడుమ ఈ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహించబడింది.?ఈ పవిత్ర కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి ఎన్. సుజాత ఆధ్వర్యంలో, ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ పర్యవేక్షణలో వేడుకలు ఘనంగా జరిగాయి.భోగి పర్వదినాన గోదాదేవి శ్రీమన్నారాయణుని చేపట్టిన పవిత్ర ఘడియలను పురస్కరించుకుని, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీనివాసాచార్యులు, శ్రీమాన్ సీతారామాచార్యులు మరియు అర్చక బృందం పాంచరాత్రాగమ శాస్త్రోక్తంగా ఈ కళ్యాణ క్రతువును నిర్వహించారు. స్వామివారిని వరుడిగా, గోదాదేవిని వధువుగా అలంకరించి, యజ్ఞోపవీత ధారణ, మాంగళ్యధారణ, తలంబ్రాల వేడుకను అద్భుతంగా జరిపించారు. లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ జరిగిన ఈ వేడుకలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తన్మయత్వం చెందారుఆకట్టుకున్న వయ్యారి నడకలు, పూల మాలల మార్పిడి ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది "మాలల మార్పిడి" మరియు "తిరువీధి ఉత్సవం". కళ్యాణానంతరం జరిగిన ఊరేగింపులో ప్రధాన అర్చకులు శ్రీమాన్ సీతారామాచార్యులు మరియు ఇతర అర్చక స్వాములు భక్తి పారవశ్యంతో చేసిన సేవ భక్తుల మనసులను దోచుకుంది. స్వామివారి తరఫున, అమ్మవారి తరఫున పూల దండలను మార్చుకునే సమయంలో అర్చక స్వాములు ప్రదర్శించిన "వయ్యారి నడకలు" చూపరులను కట్టిపడేశాయి. దేవుడికి, దేవేరికి మధ్య జరిగే ప్రణయ కలహాన్ని, అనురాగాన్ని ప్రతిబింబించేలా... వయ్యారంగా నడుస్తూ, ఒకరికొకరు పూలమాలలు మార్చుకునే దృశ్యం అత్యంత రమణీయంగా సాగింది. ఆద్యంతం కోలాహలంగా, ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ సాగిన ఈ ఘట్టం భక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని మిగిల్చింది. సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి ఎన్. సుజాత మాట్లాడుతూ.. "గోదాదేవి భక్తికి మెచ్చి శ్రీరంగనాథుడు ఆమెను స్వీకరించిన ఈ పవిత్ర భోగి రోజున, స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం. స్వామివారి అనుగ్రహంతో రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని" ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, మరియు వేలాదిగా తరలివచ్చిన భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన గండ్ర ప్రతాప్ రావు

**వెల్లటూర్, జనవరి 14 :** నూతనంగా వెల్లటూర్ మండల ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులుగా ఎన్నికైన గండ్ర ప్రతాప్ రావు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ధర్మపురి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షులు గండ్ర ప్రతాప్ రావు ను శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు, బి సి సెల్ మండల అధ్యక్షులు బందెల ఉదయ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి పాల్గొన్నారు.